నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

గురువారం 23 నవంబర్ 2023 | PEDDAPALLI | పేజీలు : 12
THURSDAY, NOVEMBER 23, 2023 | | PAGES



పెద్దపల్లి: మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

## అండగా నిలిచిన సర్కారును ఆదరించాలి

.. 12లో

- స్వరాష్ట్రంలోనే ముస్లిం మైనార్టీలకు సముచిత ప్రాధాన్యం
- కాంగ్రెస్‌వి ఓటు బ్యాంకు రాజకీయాలు
- రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్‌అలీ
- పెద్దపల్లి, గోదావరిఖనిలో మైనార్టీల ఆత్మీయ సమ్మేళనాలు
- హాజరైన బీఆర్ఎస్ అభ్యర్థులు దాసరి, కోరుకంటి

## మీటర్లు పెట్టే కాంగ్రెస్ మాకెందుకు?



..మధ్యపేజీలో



- ఒకలు మీటర్లు పెట్టుమంటరు • వాళ్ల రాష్ట్రాల్లో ఒప్పందం చేసుకుంటరు
- ఇక్కడేమో పూటకో మాటతో పరేషాన్ చేస్తున్న • ఇన్ని రోజులు సీఎం కేసీఆర్ చెప్తే ఏమో అనుకున్నం • ఇప్పుడే మాకు అర్థమైతంది
- కాంగ్రెస్, బీజేపీని ఇంకా నమ్మి మోసపోం • కరెంటిచ్చిన కేసీఆర్‌కే ఓటేస్తం
- స్పష్టం చేసిన జిల్లా రైతులు

'కాంగ్రెస్, బీజేపీ రైతుల పాలిట శత్రువులు. మోటర్లకు మీటర్లు పెట్టి 24గంటల ఉచిత కరెంట్ లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నయి. కాంగెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా మీటర్లు పెడుతున్నారని కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చేసిన వ్యాఖ్యలతో నిజమేదో.. అబద్ధమేదో తేలిపోయింది. సీఎం కేసీఆర్ ముందు నుంచి చెబితే ఏదో అనుకున్నం. ఇప్పుడు అర్థమైతున్నది. ఆ పార్టీ అసలు రంగు బయటపడింది. ఇంకా నమ్మి మోసపోం. పొరపాటున కూడా ఓటు వేయం' అని జిల్లా రైతులు తేల్చి చెప్పారు. మీటర్లు పెట్టనందుకు రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా నష్టం చేసిన బీజేపీకి ఓట్లడిగే అర్హత లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ, మాయమాటలతో ఆగం చేస్తున్నదని, నమ్మి ఓటేస్తే మన రాష్ట్రంలో కూడా మీటర్లు పెడుతుందని మండిపడ్డారు. అన్నదాతను ముంచే ఆ పార్టీలు మనకెందుకని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలుస్తూ.. 24గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న కేసీఆర్‌కే ఓటేస్తమని ముక్తకంఠంతో చెబుతున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

.. 12లో

### ఆ పార్టీ అచ్చేది లేదు.. సచ్చేది లేదు

కాంగ్రెస్ పాలనల ఎవుసం ఎట్లుండె? అప్పుడు ఎన్ని గోసలు వడ్డం. నీళ్లు లేకుండె. కరంటు లేకుండె. మస్తు తిప్పలు పడ్డం. పంటలు ఎండిపోతంటే కండ్ల నీళ్లు పెట్టుకున్నం. ఎప్పుడొస్తదో.. ఎప్పుడు పోతదో తెల్వక రాత్రుల్లు బాయిల కాడనే జాగారం చేసినం. ఎర్రబుగ్గ ఎప్పుడెలుగుతదా..? అని ఎదురుచూసినం. అప్పుడంత గోస వెట్టి, ఇప్పుడు ఏదో చేస్తమని కాంగ్రెసోళ్లు వస్తున్నరు. ఆళ్లు అచ్చేది లేదు.. సచ్చేది లేదు. వచ్చినా చేసేదేమీ కూడా లేదు కానీ, నాలుగు ఓట్ల కోసం ఆగం చేస్తున్నరు. అయినా అప్పుడు ఏం చేసిన్రో మాకు తెల్వదా..? ఇప్పుడేం చేత్తరో తెల్వదా..? అట్టిగ ఆగం పట్టించుడు తప్పితే. మోటర్లకు మీటర్లు పెట్టే కుట్ర చేస్తున్నరని ఇయ్యాలే తెలిసింది. బీజేపీ, కాంగ్రెస్ రైతులపై కుట్రలు చేస్తున్నయని ముందు నుంచి సీఎం కేసీఆర్ చెబుతనే ఉన్నడు. మాకిప్పుడే అర్థమైంది. కాంగ్రెస్, బీజేపీని ఇంక నమ్ముతమా..? తప్పిదారి ఓటేత్తే కచ్చితంగా మోటర్లకు మీటర్లు పెట్టి ఉచిత కరెంట్ లేకుండా చేస్తరు. అట్లయితే ఇక ఎవుసం పోయినట్టే. రైతుల జీవితాలు ఆగమైనట్టే. అందుకే రైతులందరూ అప్రమత్తంగా ఉండాలె. సాగును బంగారం చేసిన కేసీఆర్‌కు అండగా ఉండాలె. మూడోసారి సీఎంను చేసుకోవాలె. అనవసరంగా ఆగం కావద్దు.

**-గుమ్మడి రాజిరెడ్డి, రైతు, జూలపల్లి (జూలపల్లి)**



గోదావరిఖని: 49వ డివిజన్‌లో ప్రజా ఆశీర్వద యాత్రలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

## కాంగ్రెస్ చేసిందేమీలేదు

- బీఆర్ఎస్ పాలనలోనే కార్మికులకు న్యాయం
- కారుణ్య నియామకాలను పునరుద్ధరించినం
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- గోదావరిఖనిలో ప్రజా ఆశీర్వాదయాత్ర

.. 12లో

## ధరణి పోతే ఎన్కటి గోసే



..మధ్యపేజీలో

- దళారీ దందా వస్తది.. భూములకు రక్షణ ఉండది
- రికార్డులు తారుమారైతయ్.. తగాదాలు మొదలైతయ్
- పైసా లేకుంటే పనికాదు.. నెలలు తిరిగినా కథ ఒడవదు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న కర్షక లోకం
- కాంగ్రెస్‌ను నమ్మి పాత రోజులు తెచ్చుకోవద్దని సూచన

'కాంగ్రెస్‌ను నమ్మితే ధరణి రద్దయితది. ధరణిపోతే ఎన్కటిలెక్క గోస పడుతం. డిజిటల్ రికార్డులు మాయమై రాత పుస్తకాలు వస్తయి. మళ్ల పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తది. పైసా లేకుండా పనికాదు. ఎవరు లంచమిస్తే వారి పేరు మీద భూములు పట్టాలైతయ్. రాత్రికి రాత్రే రికార్డులు మారుతయ్. కౌలుదారు భూ యజమానికి కొట్లాటలు మొదలైతయ్. పైరవీకారులు పుట్టుకొస్తరు. పొలం పనులు వదిలి పెట్టి ఆఫీసులు, దళారుల చుట్టూ తిరగడానికే సరిపోతది. పదేండ్లు వెనక్కి వెళ్తం.' అని కర్షకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అచ్చేది లేదు.. సచ్చేదు లేదు గానీ, పూటకోమాట చెబుతూ పరేషాన్ చేస్తున్నదని మండిపడుతున్నారు. ధరణిని రద్దు చేస్తామన్న ఆ పార్టీని బంగాళాఖాతంలో వేస్తామని హెచ్చరిస్తున్నారు. భూములకు రక్షణ కల్పించి, ఇబ్బందులు లేకుండా చేసిన సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

### దళారీ రాజ్యం కోసమేనా..?

కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కోసం రైతులు అరిగోసపడేది. ఏండ్లకు ఏండ్లు ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. సార్లేమో ఈ కాగితం కావాలె.. ఆ కాగితం కావాలె.. అంటూ తింపుకునేది. పైసలు పెట్టనితే పనయ్యేది కాదు. భూమి కొన్నా, అమ్మినా వారి పేరిట చేయించేందుకు మస్తు తిప్పలు పడేది. వారం తిరిగితేగాని పట్టా మార్పిడి అయ్యేది కాదు. కానీ, సీఎం కేసీఆర్ సారు ధరణిని తెచ్చి భూముల మార్పిడి అలగ్క చేసిండు. భూములకు భద్రత కల్పించిండు. బ్యాంకోళ్లకు పాస్‌బుక్కులు ఇవ్వకుండానే రుణాలు తీసుకునేలా చేసిండు. గింత మంచి పోర్టల్‌ను కాంగ్రెసోళ్లు బంగాళాఖాతంల కలుపుతమంటున్నరు. వాళ్లకేమైనా తెలివున్నదా..? మళ్ల ఎన్కటి దళారీ రాజ్యం తెచ్చేటందుకేనా..? రైతులందరూ ఆలోచించి ఓటెయ్యాలె. నాడు అరిగోస పెట్టి, ఇప్పుడు మళ్లీ వస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలె. భూములకు రక్షణ కల్పించిన బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలె.

**- సారంపల్లి మల్లయ్య, మూలసాల (పెద్దపల్లి )**



మంథని: ఆర్వోకు ఫిర్యాదు చేస్తున్న మంథని బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

## కాంగ్రెస్ వస్తే అరాచక పాలన

- నేరస్తులను ప్రోత్సహిస్తూ దాడులు చేయిస్తున్నరు
- అధికారం కోసం నన్ను అంతమొందించేందుకు కుట్రలు
- మళ్లీ వారే ఆరోపణలు చేస్తున్నరు • బీఆర్ఎస్ నేతలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం • మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- ఆర్వోకు ఫిర్యాదు..ఈసీకి ఫిర్యాదు చేస్తానని వెల్లడి

.. 12లో